నేటి నుంచి రెండోవిడత ఇందిరమ్మ పథకం..



# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 01 జూన్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


# ఉద్యోగులకు హెల్త్ స్కీమ్.. ఈ నెల నుంచే!



- ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ కమిటీని ప్రకటించే చాన్స్.. మార్గదర్శకాలు కూడా..
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున 50 మంది ఉద్యోగులకు కొత్త కార్డులు!
- 7.5 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలకు ప్రయోజనం
- నేడు సీఎస్‌తో ఉద్యోగ సంఘాల భేటీ

**హైదరాబాద్, మే 31 :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించిన కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) ఈ నెల నుంచే అమల్లోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. దీనికి సంబంధించిన కసరత్తు ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఈ పథకం అమలుకానున్న నేపథ్యంలో.. ట్రస్టు కమిటీని సోమవారమే ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. పథకం మార్గదర్శకాలు కూడా విడుదల చేయవచ్చని తెలిసింది. ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు, పెన్షనర్ల నుంచి మిగతా 4లో..

## ఉచిత విద్యుత్తు ఎత్తివేతకే
# రైతు డిస్కమ్



- బషీర్‌బాగ్ పోలీస్ కాల్పులకు కారణమైన చంద్రబాబు నేతృత్వంలోనే అన్నదాతలపై రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర
- రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మరు
- ధాన్యం సేకరణలో విఫలం
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి

4లో..

# ఉచిత కరెంటుకు కాంగ్రెస్ సర్కార్ ఉరి

- తెలంగాణ రైతు మెడపై.. కొత్త డిస్కమ్ కత్తి
- కేసీఆర్ ఇచ్చిన 24 గంటల విద్యుత్తును ఆపేందుకు కుట్ర చేస్తున్న రేవంత్‌రెడ్డి
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పినట్టుగా 3 గంటల కరెంటే ఇచ్చేందుకు యత్నాలు
- రైతుల మోటర్లకు మీటర్లు పెడితే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పడం అబద్ధం
- దమ్ముంటే 420 హామీలు అమలు చేస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తా అని ప్రకటించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, మే 31 :** రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఇచ్చిన 420 హామీలు అమలు చేస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. కేవలం రైతులకు అందిస్తున్న ఉచిత కరెంట్‌ను పూర్తిగా రద్దు చేసేందుకే ప్రత్యేకంగా రైతు డిస్కమ్ తెస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ కార్యకర్తలతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రైతు డిసమ్ అంటే రైతన్న మెడకు ఉరి పెట్టినట్టేనన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు రైతు డిసమ్ ద్వారా ఉచిత కరెంట్‌ను మిగతా 4లో..

## మా యూరియా పంపిణీ దేశానికే ఆదర్శం



- దేశవ్యాప్తంగా ఎరువుల సరఫరాకు తెలంగాణ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్
- విప్లవాత్మక మార్పు అంటూ కేంద్రం మెచ్చుకున్నది
- రియల్‌టైమ్ స్టాక్ వివరాలు, డిజిటల్ బుకింగ్‌తో
- రైతులకు చాలా మేలు జరిగింది: మంత్రి తుమ్మల

మిగతా 2లో..

## ధాన్యం కొనుమన్నందుకు..
# రైతులపై కేసు

- ఎనిమిది మంది రైతులపై పలు సెక్షన్ల కింద నమోదు
- కొనుగోలు కేంద్రానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే వచ్చి వెళ్లిన తర్వాతే పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్వాహకురాలు
- అధికారితో అసభ్యంగా మాట్లాడారంటూ ఎఫ్ఐఆర్
- ప్రాథమిక విచారణ లేకుండానే రైతులపై పలు సెక్షన్లు
- కరీంనగర్ జిల్లా నారాయణపూర్ గ్రామంలో ఘటన
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతారా?: సుంకె
- రైతులను వేధిస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిక

2లో..

## గుర్తింపు సంఘంతో చర్చించే విలీనం..

- రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ ఎన్నికల తర్వాతే ప్రక్రియ మొదలు
- మంత్రి వ్యాఖ్యలపై కార్మిక సంఘాల గుర్రు

మిగతా 4లో..

## ఖర్గేతో టీపీసీసీ చీఫ్, సీఎం భేటీ..
# ఎస్ఐఆర్, మంత్రివర్గ విస్తరణపై చర్చ



**హైదరాబాద్, మే 31 :** హైదరాబాద్ మీదుగా గుల్బర్గాకు వెళ్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కాసేపు ఆగారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఖర్గేను కలిశారు.తెలంగాణలో రాజకీయాలు, పార్టీ పరిస్థితి, ఎస్ఐఆర్ సహా పలు కీలక అంశాలపై చర్చించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ క్యాడర్ బలోపేతం, ప్రభుత్వం-పార్టీ మధ్య సమన్వయం, క్యాబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల్లో మార్పుపై చర్చించినట్టు తెలిసింది. జూన్ రెండో వారంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశాలున్నట్టు తెలిపాయి. ఖర్గేతో మహేశ్‌కుమార్ గౌడ్ 15 నిమిషాలు సమావేశమవడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

# డిస్కమ్‌ల ప్రైవేటీకరణకు సీఎం రేవంత్ కుట్ర

- ఈఆర్సీ అనుమతిస్తే.. రైతు డిస్కమ్‌ను ఆపేందుకు సుప్రీంకోర్టుకెళ్తాం: కవిత



**హైదరాబాద్, మే 31 :** రైతు డిస్కంను ఏర్పాటు చేసి మిగిలిన రెండు విద్యుత్ డిస్కంలను ప్రైవేటు పరం చేసేందుకు సీఎం కుట్ర చేస్తున్నారని, ఈ కారణంగానే ఆరు నెలలు రహస్యంగా ఉంచి.. నిన్న ఆ విషయం బహిర్గతం చేశారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆదివారం టీఆర్ఎస్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల కరెంట్ ఎత్తివేయం, మోటార్లకు మీటర్లు పెట్టమని, అలాచేస్తే ఎన్నికలకే వెళ్లమని చెబుతున్న రేవంత్‌రెడ్డి.. ఆ రెండు డిస్కంలను ప్రైవేట్ పరం చేస్తే ఎన్నికల్లో ఓట్లు అడగమని ప్రెస్‌మీట్ పెట్టి ప్రజలకు చెప్పగలరా..? అని ప్రశ్నించారు. రైతు డిస్కంకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వొద్దని ఈఆర్సీని కోరామని, జిల్లాల్లో బహిరంగ విచారణలు జరిపి.. రైతుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే.. సరైన నిర్ణయం తీసుకోవాలని కోరామన్నారు. ప్రభుత్వ ప్రతిపాదన మేరకు రైతు డిస్కంకు ఈఆర్సీ(విద్యుత్ నియంత్రణ మండలి) అనుమతిస్తే.. దాన్ని అడ్డుకునేందుకు సుప్రీంకోర్టుకైనా వెళ్తామన్నారు. ఇప్పటికే తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా తాము కేసు వేశామని కవిత వెల్లడించారు. కాగా బడా వ్యక్తులు చేసే కబ్జాలపై తానిచ్చిన ఫిర్యాదులను హైడ్రా పక్కన పెట్టిందని, పెద్ద వాళ్లను కాపాడుతూ పేదలను ఇబ్బంది పెట్టేలా హైడ్రా చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఖమ్మంలో ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం తీసుకొచ్చిన ఓ పసిగుడ్డు చేయి తీసేశారని, ముఖ్యమంత్రి సహా ఖమ్మంలో ఉన్న మంత్రులు ఆ పసిగుడ్డుకు న్యాయం చేయాలని, ఆ చిన్నారి మిగతా 4లో..

## మూడో డిస్కమ్‌ను ఉపసంహరించుకోవాలి..



- సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ
- ఉపసంహరించుకోకుంటే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదు

మిగతా 2లో..

# నా పుట్టుక.. ప్రయాణం బీఆర్ఎస్‌తోనే..

- రైతు డిస్కమ్'తో తెలంగాణ వ్యవసాయానికి ఉరితాడు: హరీశ్



**సిద్దిపేట, మే31 :** తాను బీఆర్ఎస్‌లోనే రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని, ఇకపై తన ప్రయాణమంతా కేసీఆర్‌తోనే కొనసాగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విష యం వందసార్లు చెప్పానని, ఇంకా ఎన్నిసార్లయినా ఇదే మాట చెబుతా నని అన్నారు. ఆదివారం సిద్దిపేటలో విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదని అన్నారు. పూటకో పార్టీ మారినట్లు నాలుగు పార్టీలు తిరిగిన చరిత్ర ఆయనకే ఉందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అబద్ధాలు అయినట్లుగానే, తన గురించి మాట్లాడిన ప్రతీ మాట కూడా పచ్చి అబద్ధమని అన్నారు. రేవంత్ తన ఇంటిపేరును ఎనుములకు బదులుగా అబద్ధాల రేవంత్‌గా మార్చుకోవాలని సూచించారు. రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, ఆర్పీడీసీఎల్ డిస్కంను ఏర్పాటు చేయడం సీఎం రేవంత్ తీసుకున్న తుగ్లక్ నిర్ణయమని విమర్శించారు. రైతు డిస్కం పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ, సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులను తేవడం రాష్ట్ర వ్యవసాయానికి పెద్ద శాపమని అన్నారు. తెలంగాణ వ్యవసాయానికి రేవంత్‌రెడ్డి రైతు డిస్కం ద్వారా ఉరితాడు బిగించడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. రెండున్నరేళ్లలోనే డిస్కంలకు రూ.25,284 కోట్ల బకాయి పడ్డారని తెలిపారు. సూర్యుడు ఉన్నప్పుడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మిగతా సమయంలో వ్యవసాయాన్ని, సాగునీటి ప్రాజెక్టులను, మిషన్ భగీరథను చీకట్లో ముంచుతారా? అని ప్రశ్నించారు. ఆర్పీడీసీఎల్ ఏర్పాటును విరమించుకోకుంటే రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. మిగతా 4లో..

## నేటితో ముగియనున్న పుష్కరాలు



**భూపాలపల్లి, మే 31 :** త్రివేణి సంగమ క్షేత్రం.. భక్తజన సంద్రమైంది. పుష్కరాల్లో భాగంగా 11వ రోజు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెలంగాణ, ఏపీలతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి తండోపతండాలుగా వచ్చి పుష్కరస్నానం ఆచరించి పునీతులయ్యారు. ఆధ్యాత్మిక వేత్త, కొల్హారం పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి హాజరై పుష్కర స్నానం ఆచరించి సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు మహారుద్ర హోమం నిర్వహించారు. జెన్‌కో సీఎండీ కృష్ణభాస్కర్ పుష్కరస్నానం అనంతరం ఆలయంలో పూజలు చేశారు. పదో రోజు వరకు 5వేల నుంచి 30వేల వరకు వచ్చిన భక్తులు ఆదివారం ఒక్కసారిగా లక్షకు పెరగడంతో కాళేశ్వరం కళకళలాడింది. కాగా, సరస్వతీ అంత్య పుష్కరాలు సోమవారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఆదివారం కాళేశ్వరం చేరుకున్నారు. అధికారులు, వేద పండితులతో సమావేశమై ముగింపు కార్యక్రమాల ఏర్పాట్లను సమీక్షించారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

# నేటి నుంచి రెండోవిడత ఇందిరమ్మ పథకం..



- ఆసిఫాబాద్ జిల్లాలో ప్రారంభించనున్న సీఎం

హైదరాబాద్, మే 31 : రెండో విడత ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని ఆసిఫాబాద్ జిల్లా కరమెర మండలం కొౌతారి గ్రామంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్టు రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఈ మేరకు పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. కొత్తగూడలో జరిగే సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొంటారని చెప్పారు. రెండో విడతలో 2.5 లక్షల ఇండ్లకు మంజూరు ఇవ్వనున్నట్టు చెప్పారు. రెండు విడతల్లో కలిపి ఒక్కో నియోజకవర్గానికి 5,500 నుం చి 6,500 ఇండ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో, గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 1500 వరకు ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. 2013లో రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు మంజూరు చేసి, ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి, 2023 గృహలక్ష్మీ పథకంలో మంజూరై పూర్తి చేయలేకపోయినవారికి అవసరమైన ఆర్థికసాయం అందిస్తామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన ఇందిరమ్మ పథకంలో రూ. 20 వేల వరకు ఆర్థిక సాయం పొందినవారికి కూడా ఈ విడతలో ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# రేవంత్‌రెడ్డి పాలనలో రైతుల అరిగోస

- వానకాలం వచ్చినా.. వడ్లు కాంటా పెట్టరా?
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం



పాలకుర్తి, మే 31: కాంగ్రెస్ ప్రభుత్వ రెండున్నరేండ్ల పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని, అన్ని రంగాల్లో మోసం చేస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ఆదివారం ఆయన జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు(జే)లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కన్నీరు పెడుతూ ఎర్రబెల్లికి తమ గోస చెప్పుకొన్నారు. వెంటనే స్పందించిన ఎర్ర బెల్లి.. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యలను వివరించారు. స్పందించిన కలెక్టర్ త్వరలోనే కొనుగోళ్లు పూర్తి చేస్తామని, ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని కలెక్టర్ ఎర్రబెల్లిని కోరారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డిది దొంగ ప్రభుత్వమని, రైతులను నిండా ముంచుతున్నదని విమర్శించారు. సకాలంలో లారీలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులు ఎర్రటి ఎండలో ధాన్యం పోసుకొని కొనుగోలు కేంద్రాల్లో నిరీక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వానకాలం వచ్చినా వడ్లు కొనరా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని దుయ్యబట్టారు.

# గుర్తింపు సంఘంతో చర్చించే విలీనం..




- రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ ఎన్నికల తర్వాతే ప్రక్రియ మొదలు
- మంత్రి వ్యాఖ్యలపై కార్మిక సంఘాల గుర్రు



పెద్దపల్లి, మే 31 : త్వరలోనే ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి ఆర్టీసీ విలీన ప్రక్రియ చేపట్టనున్నట్టు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విలీన ప్రక్రియకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పకడ్బందీగా చేపట్టాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, కార్మికులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ డిపో పనులను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి పొన్నం పరిశీలించారు. అనంతరం పొన్నం మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.

## పొన్నం వ్యాఖ్యలపై కార్మిక సంఘాల ఆగ్రహం

కార్మిక సంఘాలకు ఎన్నికలు ముఖ్యం కాదని, ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడుతున్న విషయం తెల్సిందే. ఈ క్రమంలో ఆదివారం పెద్దపల్లిలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలను కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. కార్మికులను మభ్యపెట్టేందుకు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిందని మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలపై వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఎన్నికల పేరుతో కాలయాపన చేసి, విలీన ప్రక్రియను తుంగలో తొక్కేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# అసలు నీకు నా గురించి మాట్లాడే నైతిక హక్కుందా..?

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్



హైదరాబాద్, మే 31 : తాను పార్టీ మారే వ్యక్తి అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి చిల్లరాయన.. ఇప్పటికీ చాలా సార్లు చిల్లర మాటలు మాట్లాడిండు. ఆయన మాటకు అసలు ఓ క్రెడిబులిటీ ఉందా..? నాలుగు పార్టీలు మారినోడు.. రోజుకు నాలుగు అబద్దాలు మాట్లాడేటోడు. 400 అబద్దపు హామీలిచ్చి అడ్డదారిలో అధికారమెక్కినోడు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ చేస్తమని దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పినోడు. ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా సిద్దిపేటకు వచ్చి45 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల అకౌంట్లలో రైతు బంధు డబ్బులు వేస్తా అని మాట తప్పిన ఈ రేవంత్ రెడ్డి మాటలకు ఓ విలువ ఉన్నదా..? అని అన్నారు. అబద్దాలు చెప్పుడు.. అడ్డమైన మాటలు మాట్లాడుడు. అడ్డదారిలో అధికారాన్ని అనుభవించుడు. అబద్దాల గారడీతో కాలం వెళ్లదీసుడు తప్ప. నువ్వు చేసింది ఏమన్నా ఉన్నదా రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు ప్రశ్నించారు. కనబడ్డ దేవుడి మీద ఒట్టు పెట్టి రుణమాఫీ ఎగబెట్టింది నువ్వు కాదా..? సిద్దిపేటకు వచ్చి 45 రోజుల్లో రైతు బంధు వేస్తా అని 65 రోజులైనా రైతు బంధు ఎగబెట్టింది నువ్వు కాదా...అసలు నాలుగు పార్టీలు మారింది నువ్వు.. పూటకో పార్టీ మారి ఏ ఎండకు ఆ గొడుకు పట్టే రేవంత్ రెడ్డి నా గురించి మాట్లాడుతడా..? నేనిప్పటికీ వందసార్లు చెప్పిన నా జీవితమంతా కేసీఆర్.. నేను బతికున్నంత కాలం బీఆర్ఎస్ అని వందసార్లు.. ఇంకా వందసార్లు చెప్తా.అసలు నీకు నా గురించి మాట్లాడే నైతిక హక్కుందా..? గురువింద్ గింజ తనకింద నలుపు తెల్వదు అన్నట్టు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి.. పుట్టుక బీఆర్ఎస్ చావు బీఆర్ఎస్‌లోనే అని గతంలో చెప్పిన మళ్లీ చెప్తున్న. నువ్వు పూటకో పార్టీ మారుతవ్.. ఇయ్యాళ్ల కూడా కాంగ్రెస్‌లో ఉన్నవ్.. మోదీ పాట పాడుతున్నవ్. బీజేపీ పాట పాడుతున్నవ్. రేపు యాడుంటవో తెల్వని నువ్వా నా గురించి మాట్లాడుతున్నవ్ అని అన్నారు. నైతికతకు, నిజాయితీకి కట్టుబడి నేను ఈ రాజీకీయాల్లో పనిచేశా. విలువలతో ఉన్నం.. నీకో విలువనే లేదు. అసలు నీ ఇంటిపేరు మార్చుకో.. ఎనుముల రేవంత్ రెడ్డివి కాదు.. నువ్వు అబద్దాల రేవంత్ రెడ్డివి అని ఫైర్ అయ్యారు.

# ధాన్యం కొనుమన్నందుకు..రైతులపై కేసు

- కరీంనగర్ జిల్లా నారాయణపూర్ గ్రామంలో ఘటన
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతారా?: సుంకె
- రైతులను వేధిస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిక



హైదరాబాద్, మే 31 ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతున్నదని ప్రశ్నించినందుకు ఎనిమిది మంది రైతులపై కేసులు నమోదు చేయడం విమర్శలకు తావిస్తున్నది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని నారాయణపూర్ కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 23న రాత్రి అధికార పార్టీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి కలెక్టర్ చిత్రామిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సందర్శించారు. అక్కడి సమస్యలను పలువురు రైతులు వారి దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే, అధికారులు వెళ్లిపోయిన తర్వాత కేంద్రం నిర్వాహకురాలు నిర్మలారెడ్డి ఎనిమిది మంది రైతులు తనతో అసభ్యంగా మాట్లాడారని గంగాధర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామానికి చెందిన ఎండీ జాకీర్, ఎండీ నజీర్, కాట్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తోడేటి అనిల్, అన్నాడి దామోదర్‌రెడ్డి, జాగిరి రవి, జడ మహిపాల్, జడ వేణుపై సెక్షన్ 79, 126(2), 292, 351 కింద కేసు నమోదు చేశారు. నిజానికి కొనుగోలులో జాప్యాన్ని మాత్ర మే రైతులు అధికారుల దృష్టికి తెచ్చినట్టు తెలుస్తున్నది. ఒకవేళ అధికారులు ఇబ్బందు లు పడేలా రైతులు మాట్లాడి ఉంటే.. ఫిర్యా దు చేయాల్సింది అధికారులు గానీ.. సెంటర్ నిర్వాహకురాలు కాదు కదా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఫిర్యాదు అందిన తర్వాత ఎటువంటి విచారణ చేయకుండానే రైతులపై కేసులు నమోదు చేయడం చూస్తే.. ఇదంతా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో జరిగిందన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నా యి. నిర్వాహకురాలు ఫిర్యాదు చేసిన విష యం రెండు రోజుల తర్వాత దృష్టికి రావడం తో సదరు రైతులు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. సెంటర్ నిర్వాహకురాలి ఫిర్యాదు నిరాధారమైందని, విచారణ చేపట్టాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టలేదు. కొనుగోలు కేంద్రం విషయంలో చాలా రోజులుగా ఇరువర్గాల మధ్య గొడవలు నడుస్తున్నట్టు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. ఇప్పటి వరకు ఎవరినీ పీఎస్‌కు పిలువలేదని తెలిపారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఎస్సై వంశీకృష్ణతో మాట్లాడారు. రైతులపై పెట్టిన కేసుల విషయంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో ఫోన్‌లో మాట్లాడగా, రైతులపై నమోదైన కేసుల విషయంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి, వారికి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని, రిమాండ్ వరకు వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సుంకె తెలిపారు. రైతుల సమస్యలను తీర్చాల్సిన ఎమ్మెల్యే సత్యం అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడని మండిపడ్డారు.

# మా యూరియా పంపిణీ దేశానికే ఆదర్శం

- దేశవ్యాప్తంగా ఎరువుల సరఫరాకు తెలంగాణ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్
- విప్లవాత్మక మార్పు అంటూ కేంద్రం మెచ్చుకున్నది
- రియల్‌టైమ్ స్టాక్ వివరాలు, డిజిటల్ బుకింగ్‌తో
- రైతులకు చాలా మేలు జరిగింది: మంత్రి తుమ్మల

హైదరాబాద్, మే 31 : దేశవ్యాప్తంగా ఎరువుల సరఫరాలో తెలంగాణ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ మాడల్‌గా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. ఆదివారం మంత్రి తుమ్మల హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ యాప్‌లో రియల్ టైమ్ స్టాక్ విజిబిలిటీ, రైతువారి డిజిటల్ బుకింగ్, పంటల ఆధారిత ఎరువుల కేటాయింపు, డాష్ బోర్డు పర్యవేక్షణ, డాటా ఆధారిత సరఫరా వ్యవస్థ వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేసే డిజిటల్ వ్యవసాయ పరిపాలనకు తెలంగాణ మాడల్ దోహదం చేసిందని వెల్లడించారు. యూరియా కొరతపై ప్రతిపక్ష పార్టీలు రైతులను రెచ్చగొట్టేలా వ్యవహరించాయని.. రైతుల ముసుగులో రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు దిగజారుడు రాజకీయం చేశాయని ఆరోపించారు. రాజకీయ కోణంలో కాకుండా రైతులకు మేలు చేసేలా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు. యాప్ వల్ల యూరియా దుకాణాల్లో స్టాక్ సమాచారం రైతులు తెలుసుకోవడంతోపాటు ఆందోళన లేకుండా బుకింగ్ చేసుకొని యూరియా తీసుకొనే వెసులుబాటు కల్పించామని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా బస్తాలు తెచ్చుకొనేలా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు మేలు చేస్తున్నదని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.

# అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి మృతి



హైదరాబాద్, మే 31 : నీటిలో మునిగిపోతున్న ముగ్గురు స్నేహితులను కాపాడి చేపల వలల చిక్కు కొని హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి అమెరి కాలో మృతి చెందాడు. నల్లగొండకు చెందిన కోడూ రు అనూప్‌రెడ్డి(22) కుటుంబం హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ శివారు పెద్ద అంబర్‌పేటలో నివాసం ఉంటున్నది. నూప్‌రెడ్డి అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నాడు. స్నేహితులతో కలిసి శుక్రవారం విహార యాత్రకు వెళ్లారు. టెక్సాస్ సమీపంలోని టోలెడోబెండ్ రిజర్వాయర్‌లోకి దిగిన ముగ్గురు స్నేహితులు మునిగిపోతుండటంతో అనూప్‌రెడ్డి వారిని కాపాడి ఒడ్డుకు చేర్చాడు. కానీ, అతని కాలు చేపలో వలలో చిక్కుకోవటంతో మృతిచెందాడు.

# ఉచిత విద్యుత్తు ఎత్తివేతకే రైతు డిస్కమ్

- అన్నదాతలపై రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర
- రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మరు
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి
- ధాన్యం సేకరణలో విఫలం
- రాష్ట్ర సర్కార్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు

జగిత్యాల, మే 31 : రైతులకు ఉచిత విద్యుత్తు ఎత్తివేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'రైతు డిస్కం' ప్రతిపాదన తెచ్చాడని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మాటలు, చేతలకు ఏమాత్రం పొంతన లేదని పేర్కొన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టమని, అలా పెడితే ఓట్లు అడగమని ప్రకటించిన రేవంత్‌రెడ్డి, ఒక్క విషయానికి సూటిగా సమాధానం చెప్పాలని, అది వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెట్టడం లేదని చెప్పాలని, ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడితే ఓట్లు అడగమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇటీవల వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.. ఈఆర్సీ సమావేశంలో 'బోరు బావులకు 3 గంటల కరెంటు చాలు' అని మాట్లాడటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో బషీర్‌బాగ్ కాల్పులకు కారణమైన చంద్రబాబు నేతృత్వంలోనే రేవంత్‌రెడ్డి రైతులపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడితే ఓట్లు అడుగనని రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రచారం ఆశ్చర్యంగా ఉందని, రేవంత్‌రెడ్డికి ఎలాగూ ఓటు అడిగే అవకాశాన్ని ప్రజలు ఇవ్వరని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు ఎందుకు? ట్రాన్స్‌ఫార్మర్ రీడింగ్ తీస్తే ఎలా? అని రైతులు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే దొంగ కనెక్షన్లు తొలగించేందుకు అంటూ విద్యుత్తు శాఖ సీఎండీ ముషారఫ్ పేర్కొనడం ఆశ్చర్యంగా ఉందని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్..కాళేశ్వరం, రివర్స్ పంపింగ్, 24 గంటల విద్యుత్తు సరఫరా, రైతుబీమా, రైతుబంధు వంటి కార్యక్రమాలతో రైతుల్లో ఆత్మస్థైర్యం నింపితే, రేవంత్‌రెడ్డి తప్పుడు హామీలు, కుట్రలతో రైతులను నిండాముంచుతున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డికి రైతు సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెట్టమని, రైతు డిస్కమ్ ఏర్పాటుచేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలులో సర్కార్ ఫెయిల్ : కొప్పుల

ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. లారీలు రావు, గన్నీ సంచులు లేవు, కొనుగోలు చేసిన ధాన్యం ఎకడ నిల్వ చేయాలో తెలియని దుస్థితి నెలకొన్నదని ధ్వజమెత్తారు. అదనపు తూకంతో రైతు క్వింటాల్‌కు రూ.23.89 నష్టపోతున్నాడని, ఈ లెక్కన జగిత్యాల జిల్లాలోనే రూ.83 కోట్లు పక్కదారి పట్టాయని పేర్కొన్నారు. హమాలీ చార్జీలు, ధాన్యం తరలింపు ఖర్చులు ఇతరత్రా కలిపి జిల్లాలో రూ.22 కోట్లు, మొత్తంగా ధాన్యం కొనుగోలులో రూ.110 కోట్ల కుంభకోణం జరుగుతుందని ఆరోపించారు.జగిత్యాలలో ఇసుక మాఫియా విజృంభిస్తుంటే, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు కండ్లు మూసుకున్నారా? అని ప్రశ్నించారు. సమావేశంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, కల్లెపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడో డిస్కమ్ ను ఉపసంహరించుకోవాలి..

- సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ
- ఉపసంహరించుకోకుంటే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదు

హైదరాబాద్, మే 31 : మూడో డిస్ట్రిబ్యూషన్ కంపెనీ(రైతు డిస్కమ్)తో వినియోగదారులపై మోయలేని భారం పడుతుందని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. బహిరంగ విచారణలో 3వ డిస్కమ్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని వినియోగదారులు, సంస్థలు, విద్యుత్‌రంగ నిపుణులు, రైతు సంఘాలు సూచించిన విషయాన్ని ఆ లేఖ ద్వారా గుర్తుచేశారు. ప్రస్తుత రెండు డిస్కమ్‌లపై 3వ డిస్కమ్‌కు అధికారాలు ఉంటాయని, 3వ డిస్కమ్‌కు 35,218(42%) మిలియన్ యూనిట్లు వినియోగం అవుతుందని అంచనా వేసినట్టు చెప్పారు

# ఇందిరమ్మ ఇండ్లు గృహాప్రవేశంలు



- ఎంపీడీవో జయశీల

**బలగం టీవీ, బోయినిపల్లి;**
ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక పథకము క్రింద 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జూన్ 1వ తేదీ రోజున ఇందిరమ్మ ఇండ్లు గృహా ప్రవేశంలు చేసే కార్యక్రమానికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడ గొండ, బోయినిపల్లి , గుండన్నపల్లి గ్రామాల కు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జయశీల కోరారు

# ఘనంగా బొడ్రాయి పండుగ

**బలగం టీవీ, బోయినిపల్లి;**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామాభివృద్ధి, ప్రజలు సుఖసంతోషాలతో, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సాంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.గ్రామ ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు బొడ్రాయి పండుగలు ప్రతీకగా నిలుస్తాయని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుటుంబ మహేందర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల రైతాంగం కోసం రేయింబవాళ్ళు రెవెన్యూ అధికారి సురేష్



- రెవెన్యూ అధికారుల ప్రత్యేక చొరవకు రైతుల కృతజ్ఞతలు

**బలగం, టీవీ ఇల్లంతకుంట**
ఇల్లంతకుంట మండలంలో రైతుల కోసం రెయింబవాళ్ళు అలుపెరుగక విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులకు మండల రైతంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వర్షాకాలం సమీపించడంతో ఐకెపి కేంద్రాల్లో ధాన్యం నిలవఉండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.మండల తహసీల్దార్ రాచకట్ల సురేష్ రైతుల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని పలు గ్రామాల్లో రాత్రి వరకు ఉండి కేంద్రాల్లోని పూర్తి ధాన్యన్ని మిల్లులకు తరలించి సెంటర్ లను పూర్తి చేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ కు రైతులు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సెంటర్ లల్లోని ధాన్యన్ని పూర్తిగా మిల్లులకు తరలించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రత్యేక చొరవ చూపుతిన్న తహసీల్దార్ సురేష్, రెవెన్యూ అధికారులకు మండల రైతాంగం సోషల్ మీడియా వేదికగా ధన్యవాదలు తెలుపుతున్నారు

# పంట వ్యర్థాలను తగలబెట్టవద్దు

- ఎల్లారెడ్డిపేట ఎస్సై. కె.రాహుల్‌రెడ్డి
- నిర్లక్ష్యపు నిప్పుతో ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం...



**బలగం టీవీ ఎల్లారెడ్డిపేట**
పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల భూమిలోని సారవంతమైన నేలలు దెబ్బతినడమే కాకుండా, పంటకు మేలు చేసే బ్యాక్టీరియా నశిస్తుందని,ఈ మేరకు ఎల్లారెడ్డి పేట మండల ప్రజలకు, రైతులకు యస్ ఐ రాహుల్ రెడ్డి స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ నిప్పు వల్ల ఇతర రైతుల పొలాలు, విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు, పైపు లైన్లు కాలిపోవడమే కాకుండా, ప్రాణనష్టం జరిగితే సంబంధిత వ్యక్తులపై నాన్–బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల వెంకటాపూర్,బొప్పాపూర్,బండలింగంపల్లి, ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో వరిపొలంలో గడ్డికి నిప్పుపెట్టడం వలన కొంత నష్టం జరిగిందని తెలిపినారు. కావున, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యర్థాలను తగలబెట్టకుండా, వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఎస్సై కోరారు.

# వివోఏ దీక్ష కు మద్దతు తెలిపిన మాజీ BRS పార్టీ మండల అధ్యక్షుడు,మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి



**బలగం టీవీ ఎల్లారెడ్డిపేట**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గత 7 రోజులుగా వివోఏ ల నిరసన దీక్ష కొనసాగుతుండగా ఈరోజు దీ=చా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు,మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వివోఏ ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కనీస వేతనం ఇవ్వాలని,ూజు=ా ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, అర్హులైన వి వో ఏ లను సీసీలుగా గుర్తించాలని,ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుతంగా చేస్తున్నటువంటి దీక్షకు రోజు వారీగా అయ్యే ఖర్చులకు గాను తనవంతు సహాయంగా 10,000 అందజేశారు.

# SIR అప్రమత్తంగా ఉండండి..

- అర్హుల ఓట్లను కాపాడండి..
- 2028లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం..
- కేటీఆర్ కీలక సూచనలు



**హైదరాబాద్, మే 31** ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కు అని కేటీఆర్ తెలిపారు. అంబేద్కర్ మనకు ఓటు హక్కు కల్పించారని పేర్కొన్నారు. SIR పై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వాళ్లందరూ ఓటు ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలన్నారు. 2025 ఓటరు లిస్ట్ ప్రకారం మొత్తం 3.39 కోట్ల ఓట్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పోలింగ్ బూతులు 35,985 ఉన్నాయని చెప్పారు.కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్య నందిత చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. సర్‌పై కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. 1948-51 మధ్య అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంపై కమిటీ వేశారని తెలిపారు. ఏ వర్గమైనా మనిషికి ఒక ఓటు హక్కు ఉండాలని నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 1951-52లో మొదటిసారి దేశంలో ఎన్నికలు జరిగాయని చెప్పారు.జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే సర్ గురించి అవగాహన కల్పించుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. సర్ అంటే ఓటరు లిస్ట్‌ను జల్లెడ పట్టే కార్యక్రమమని వివరించారు. 18 ఏళ్లు నిండివారి ఓట్లు చేర్పించాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లిన వారి ఓట్లు మార్పించడం, రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓట్లు ఉంటే ఒకటే నమోదు చేయించాలన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ 2002 ఓటరు లిస్ట్, ప్రస్తుత ఓటరు లిస్ట్‌ను పోల్చుకుంటారని తెలిపారు.18 ఏళ్లు నిండిన వారి పేర్లను విధిగా నమోదు చేయించాలని సూచించారు. ఎవరైనా చనిపోతే వారి ఓటును తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. ముసాయిదాలో అబ్జెక్షన్లను నమోదు చేసి, ఫైనల్ ఓటరు లిస్ట్‌ను ప్రకటిస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఒకటే ఓటరు లిస్ట్ ఉంటుందని అన్నారు. డిఫెన్స్ ల్యాండ్‌లో ఉన్న 35 వేల మందికి ఓటు కల్పించే బాధ్యత తీసుకోవాలని కంటోన్మెంట్ బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. అధికారులు వినకపోతే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వద్దకు వెళ్లి పోరాడుదామని అన్నారు. ఎన్నికలు ఇప్పుడు జరిగినా వాటికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గులాబీ కండువా కప్పుకున్న సైనికులు ఎన్నికల నాటికి హైరానా పడకుండా చూసుకోవాలన్నారు.ఓటరు లిస్ట్‌ను కరెక్టుగా జల్లెడ పడితే హైరానా పడాల్సిన అవసరం ఉండదని కేటీఆర్ తెలిపారు. జూన్ 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. వారం తర్వాత డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ ప్రకటిస్తారని చెప్పారు. జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. నెల రోజుల పాటు వచ్చిన అభ్యంతరాలను స్క్రూటీని చేసి ఫైనల్ లిస్ట్‌ను ప్రకటిస్తారని చెప్పారు. 2026 అక్టోబర్ 1వ తేదీన ఫైనల్ లిస్ట్‌ను ప్రకటిస్తారని తెలిపారు.పోలింగ్ బూత్‌కు ఇద్దరి చొప్పున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ తెలిపారు. బీఎల్‌వో వెంట ఇంటింటికీ వెళ్లి ఓట్లను పరిశీలించాలని సూచించారు. సరిగ్గా ఫామ్ నింపుతున్నారా లేదా పరిశీలించాలన్నారు. తప్పుడు ఓట్లను తొలగించాలని.. అర్హుల ఓట్లను నమోదు చేయించాలని సూచించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలకు ముందు 95 లక్షల ఓట్లు తొలగించారని తెలిపారు. బెంగాల్‌లో 25 లక్షల మంది కోర్టులో కొట్లాడుతున్నారని పేర్కొన్నారు. బిహార్‌లో 65లక్షల ఓట్లు తొలగించారని చెప్పారు. గెలుపు, ఓటములకు ఈ ఓట్లే కారణం కావచ్చు.. అందుకే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.మైనార్టీల్లో ఓట్లు పోతాయేమోనన్న భయం ఉందని కేటీఆర్ అన్నారు. అర్హులైన మైనార్టీల ఒక్క ఓటు కూడా పోకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఏపీ, తెలంగాణలో రెండు వేర్వేరు ఓట్లు ఉండొచ్చని అన్నారు. డూప్లికేట్ ఓటర్ల లిస్ట్‌ను మీకు అప్పగిస్తాం.. వాటిని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లు నమోదు చేయించుకోవడం వల్లనే ఓడిపోయామని తెలిపారు. మనిషికి ఒకే ఓటు ఉండేలా అప్రమత్తతగా ఉంటూ ఏజెంట్లు పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదే అని.. బూత్‌లోని ఓటు రక్షించుకోవడం బాధ్యత భావించాలన్నారు. కేసీఆర్ సీఎం కావాలనే బలమైన అంకితభావం ఉంటే.. గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ప్రతి బూత్ పరిధిలో అర్హులైన వారి ఓట్లు కాపాడుకోవాలని సూచించారు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. నిఖార్సయిన కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకెళ్దామని అన్నారు.

# హరీష్‌రావును కలిసిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ



మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందల భాస్కర్, ఆధ్వర్యంలో అధ్యక్షుడు చెరుకు రామచందర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బేర బాలకిషన్ , మాలా స్టూడెంట్ జాక్ చైర్మన్ మా దాసు రాహుల్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బత్తుల రమేష్ లతో కలవడం జరిగింది . కాంగ్రెస్ పార్టీ చేసిన ఎస్సీ వర్గీకరణ చట్టం ,రోస్టర్ విధానం వలన జనాభా లెక్కల్లో మాల కమ్యూనిటీకి చేసిన అన్యాయం వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాల కమ్యూనిటీ పైన కక్షగట్టి, వారికి విద్యా, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాల్లో, అవకాశం లేకుండా చేస్తున్న తీరును, వారికి వివరించడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రజా వ్యతిరేక విధానాలను, ఏ విధంగా నియంతృత్వంగా అమలు చేస్తున్నారు. రెండున్నర సంవత్సరంలోనే రైతులు విద్యార్థి, నిరుద్యోగులు, ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు ఏ విధంగా అన్యాయం చేస్తుందో ముఖ్యంగా మాల సామాజిక వర్గాన్ని, అన్ని రంగాలలో అణచివేసి, మాలలను అంతం చేయాలని కక్షతో, విద్యార్థి ,నిరుద్యోగ, ఉద్యోగస్తులకు, సంవత్సర కాలంలో, అన్యాయం చేసినటువంటి తీరును ప్రధాన ప్రతిపక్షంగా 10 నోటిఫికేషన్లో మాల సామాజిక వర్గాలకి విద్యార్థులకు సీట్లలేవు, ఉద్యోగ స్తులకు , ప్రమోషన్లు రాక పోవడం , నిరుద్యోగులకు ఉద్యోగాలు నోటిఫికేషన్ వెయ్యకపోవడం, వచ్చిన నోటిఫికేషన్ లో గ్రూప్ త్రీ లో ఉన్న 26 కులాలకు ఉద్యోగాలు లేకపోవడం అనేది కాంగ్రెస్ పార్టీ మాలల జీవితాలతో చెలగాటమాడుతుందని గుర్తు చేస్తా ఉన్నాం. తెలంగాణ ప్రాంతంలో మాలలకు జరుగుతున్నటువంటి నష్టం మీద, అన్ని జిల్లాలలో మాల సంఘాలుగా, విద్యార్థి సంఘాలుగా, ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు, మనకు జరుగుతున్న నష్టాన్ని వివరించి, భవిష్యత్తులో రిజర్వేషన్లలో రోస్టర్ విధానంలో, జనాభా లెక్కల్లో న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని, మనకు జరుగుతున్న నష్టాన్ని పౌర సమాజానికి తెలియజేయాలని, అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లాలని, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేస్తా ఉంది. పోరాడితేనే మన హక్కులు మన అవకాశాలు మనకు దక్కుతావని, గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ మాలలకు చేసిన నష్టం మీద, అన్యాయం మీద, ప్రతి మాలవాడలో, బస్తీలో, చైతన్యం చేయాలని మాలల జీవితాల్లో చీకటిమయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొంద పెట్టాలని పిలుపునిస్తున్నాం.

# మొక్కలున్న భూమే స్వర్గం!

- పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ఉద్యమం అద్భుతం
- మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ కృషికి వ్యోమగామి శుభాంశు శుక్లా ప్రశంసలు



**హైదరాబాద్, మే 31** :స్వర్గాన్ని నక్షత్రాల్లో వెతకడం కాకుండా.. మన చేతుల్లో ఉన్న ఈ పచ్చని భూగోళాన్ని కాపాడుకొంటే.. అంతకు మించిన స్వర్గం మరొకటి ఉండదని ప్రముఖ భారత వ్యోమగామి శుభాంశు శుక్లా పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యంత అందమైన, జీవించడానికి, శ్వాసించడానికి అనువైన ఆకుపచ్చని గ్రహం భూమి అని, అలాంటిది మనుషుల తప్పిదాల వల్ల కాలుష్యమయంగా మారుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. బెంగళూరులో ఇటీవల జరిగిన ఇన్నోవేషన్ సమ్మిట్–2026లో శుభాంశు శుక్లా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రోదసిలో ఇరవై రోజుల తన అనుభవాలను పంచుకున్నారు. పర్యావరణ మార్పుల నేపథ్యంలో ప్రకృతిని కాపాడుకోవాలని, మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ సవాళ్లను అధిగమించవచ్చని చెప్పారు. పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇగ్నైటింగ్‌మైండ్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ కృషి చేస్తున్నదని ప్రశంసించారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ ఉద్యమం కోట్లాది మొక్కలను నాటిందని, కోట్లాది పౌరులను భాగస్వాములను చేసిందని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని గ్రీన్ ఇండియా చాలెంజ్ ఉద్యమం నిరూపించిందని పేర్కొన్నారు. మనిషి ఎదురొంటున్న ముఖ్యమైన సవాళ్లు అంతరిక్షాన్ని జయించడం కాదని, తాను నివాసముంటున్న భూమిని కాపాడుకోవడమని శుభాంశు శుక్లా పేర్కొన్నారు. ప్రాణానికి అతి ముఖ్యమైన గాలి, నీరు, నేల, పచ్చని ప్రకృతి కలిగిన గ్రహం మనకు తెలిసినంత వరకు భూమి ఒకటేనని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో వాతావరణ మార్పులు వేగంగా సంభవిస్తున్నాయని, వీటితోపాటు నీటికొరత, జీవవైవిధ్యం నష్టం అవుతుండటం, కాలుష్యం పెరుగడం వంటి అనేక సవాళ్లను ప్రపంచం ఎదురొంటున్నదని వివరించారు. ఈ సమస్యలకు పరిషారం శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో లేదని, ప్రతి వ్యక్తీ తన జీవన విధానంలో చిన్నచిన్న మార్పులు చేసుకోవడంలో ఉన్నదని చెప్పారు. మొకలు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవడం, ప్రకృతి వనరులను జాగ్రత్తగా వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేరొన్నారు. మొక నాటడం అన్నది మనకు చాలా చిన్న విషయంగా అనిపించవచ్చని, కానీ ఈ మొక నాటడం వెనుక మానవాళి మనుగడకు సంబంధించిన అత్యంత ప్రధానమైన సందేశం దాగి ఉన్నదని శుభాంశు శుక్లా అభిప్రాయపడ్డారు. అంతరిక్షం నుంచి చూసినప్పుడు భూమి ఒక స్వర్గం లాగా కనిపిస్తుందని, కానీ, మనం మాత్రం ఎకడో మరో స్వర్గం ఉన్నదని అనుకుంటూ దాని కోసం వెతుకుతూనే ఉన్నామని చెప్పారు.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం



**ఖమ్మం జిల్లా బలగం టీవీ**
వైద్యుల నిర్లక్ష్యంతో వికలాంగుడిగా మారిన ఏడు నెలల పసికందు
ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఏడు నెలల గర్భిణీగా ఉన్నప్పుడే కవల పిల్లలకు జన్మనిచ్చిన తలపాటి సూర్యకాంత్ అనే వ్యక్తి భార్య రేణుక. కవల పిల్లల్లో ఓ బాలుడి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో, చికిత్స నిమిత్తం మార్చి 4వ తేదీన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చిన కుటుంబ సభ్యులు.రక్తం తక్కువగా ఉందని రక్తం ఎక్కించే క్రమంలో, కాన్యులా ఏర్పరచిన స్థలంలో వాపు వచ్చిందని కుటుంబ సభ్యులు చెప్పినా పెద్ద సమస్య కాదని దాటివేసిన డాక్టర్లు.. ఎన్ని రోజులైన వాపు తగ్గకపోవడం, చేయి నల్లగా మారడంతో మరో సారి నిలదీయగా, వెళ్లి ప్రైవేటులో స్కానింగ్ తీసుకొని రండి అంటూ వైద్యుల నిర్లక్ష్యపు సమాధానం..స్కానింగ్ రిపోర్టులో చేతిలో కణజాలు దెబ్బతిని, చేయి పూర్తిగా దెబ్బ తిన్నదని రావడంతో డాక్టర్లను నిలదీసిన బాలుడి తల్లిదండ్రులు..హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి వెళితే వెంటనే నయం చేస్తారని చెప్పడంతో, మార్చి 26వ తేదీన నిలోఫర్ ఆసుపత్రికి తరలింపు..అక్కడి వైద్యులు బాలుడి చేయి పూర్తిగా దెబ్బ తిన్నదని, చేతిని తొలగించాలని చెప్పడంతో కుప్పకూలిపోయిన బాలుడి తల్లిదండ్రులు..చేసేదేమీ లేక బాలుడి చేయి తొలగించేందుకు అంగీకరించిన బాలుడి తల్లిదండ్రులు ..ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలుడు వికలాంగుడిగా మారాడని ఆవేదన వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**బలగం, టీవీ, బోయినిపల్లి;**
జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో కన్నం సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ మరియు కోచింగ్ సెంటర్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం ఆదివారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అనంతపల్లి జై భీమ్ యూత్ సభ్యులు అల్వాల ధర్మయ్య, గట్టు మునిందర్ కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా, జాతీయోద్యమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ యొక్క పాత్రపై అనంతపల్లి గ్రామ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో చరిత్రపై అవగాహన పెంపొందించడం మరియు వారి రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

# దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి డీకే



**బెంగళూరు, మే 31:** కొద్ది రోజుల్లో కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ దేశంలోనే అత్యంత సంపన్న సీఎంగా రికార్డు సృష్టించనున్నారు. 2023 ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయన ప్రస్తుత ఆస్తుల విలువ రూ. 1400 కోట్ల కన్నా ఎక్కువే. ఇప్పటివరకు దేశంలో ధనిక సీఎంగా ఏపీకి చెందిన తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు (రూ. 931 కోట్లు) ఉన్నారు. తర్వాతి స్థానంలో ఇటీవల తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన విజయ్ (రూ. 624 కోట్లు) ఉన్నారు. వారిద్దరినీ వెనక్కి నెట్టి డీకే ఇప్పుడు మొదటి స్థానాన్ని ఆక్రమించనున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న 64 ఏండ్ల శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. కర్ణాటకలో మంత్రి పదవుల కోసం పోటీ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న క్రమంలో ఆయన క్యాబినెట్‌లో మంత్రి పదవుల కోసం అప్పుడే పైరవీలు ప్రారంభమయ్యాయి. జూన్ 3న ప్రమాణ స్వీకారం చేయనున్న డీకే తన క్యాబినెట్‌లో స్థానం కల్పించే మంత్రుల తుది జాబితా నిర్ధారణ కోసం కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసేందుకు ఢిల్లీ వెళ్లనున్నారు. మంత్రి పదవుల కోసం ఇప్పటికే పలువురు ఢిల్లీకి పయనమయ్యారు.

# మయన్మార్‌లో భారీ పేలుడు.. 45 మంది మృతి



**బ్యాంకాక్, మే 31:** మయన్మార్‌లో ఘోర ప్రమాదం జరిగింది. గనుల తవ్వకం కోసం ఉపయోగించే పేలుడు పదార్థాలను నిల్వ ఉంచిన ఓ భవనంలో ఆదివారం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు చిన్నారులతో సహా కనీసం 45 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 70 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. చైనా సరిహద్దుకు కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నామ్‌హాకమ్ అనే ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పేలుడు తీవ్రతకు ఘటనా స్థలానికి సమీపంలోని దాదాపు 100కు పైగా ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు సమాచారం.

# హెల్త్ కార్డుల కోసం జీతంలో కోత విధించడం సరికాదు

- ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి..
- లేనిచో ఉద్యమం తప్పదని TPTF రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దుమాల రమనాథ్ రెడ్డి హెచ్చరిక



**బలగం టీవీ**

ఆరోగ్య కార్డులకు సంబంధించి అధికారికంగా ఎలాంటి కార్డులు జారీ కాకుండా నే ముందస్తుగానే ఆర్థిక శాఖ మే నెల జీతం లో కోతలు విధించడం తీవ్రంగా ఆక్షేపిస్తున్నట్టు వారు తెలిపారు, ఇంతవరకు ఆర్థిక శాఖ విధివిధానాలను ప్రకటించకుండానే ..ఏ హాస్పిటల్స్ ఈ యొక్క స్కీం కింద వర్తిస్తాయో తెలుపకుండానే... ఎలాంటి వ్యాధులకు సంబంధించి చికిత్సలు చేస్తారో తెలుపకుండానే..ముందస్తుగా ఉద్యోగుల నుంచిఎలాంటి అనుమతులు లేకుండానే కోతలు విధించారు.. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.ఆరోగ్యశాఖ సంబంధించిన వెబ్సైట్లో ఉద్యోగుల వివరాలు కూడా పూర్తిగా నమోదు కాలేదని ఈరోజు వరకు నమోదు చేయడానికి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని ఇంతవరకు పూర్తిగా నమోదు కాకుండానే ఏ విధంగా కోత విధిస్తారని వారు ప్రశ్నించారు.భార్యాభర్తలు ఉద్యోగులైన పక్షంలో ఏ విధంగా నమోదు చేసుకోవాలో ఇంతవరకు ఎలాంటి పూర్తిస్థాయి వివరణ అందుబాటులో ఉంచలేదని అదేవిధంగా నిన్నటి వరకు కూడా వెబ్సైట్లో చాలా మార్పులు చేస్తున్నారని ఇంకా పూర్తిస్థాయి మార్పులు కూడా చేయాల్సిన అవసరం ఉందని అధికా రులు తెలియజేస్తున్న తరుణంలో చడి చప్పుడు లేకుండా జీతంలో కోత విధించడం అన్యాయమని వారు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ద్వారా అభిప్రాయాలను సేకరించి ఆరోగ్య కార్డుల జారీలో మార్గదర్శకాలు తయారు చేసి విడుదల చేయాలని.. ప్రత్యేకంగా ఎవరైతే ఈ పథకంలో చేరడానికి ఆసక్తి చూపుతారో వారికే కోత విధించాలని ఇష్టం లేని వారికి కోత విధించకుండా నిబంధనలు తయారు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తనకు తానుగా ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించి రక్షణ తీసుకోవాల్సిన బాధ్యత నుంచి తప్పించుకునే క్రమంలో ఒక కొత్త విధానానికి శ్రీకారం చుడుతూ ఉద్యోగుల నుంచి ప్రీమియం చెల్లింపును కోరింది.. అయినా కొన్ని సంఘాలు ఆ విధానానికి ఒప్పుకోలేదు. అయినా ప్రభుత్వం ఆరోగ్య కార్డులు జారీకి సిద్ధమైంది కానీ అందరూ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు కొరకు కోత విధించడం అన్యాయమని ఉద్యోగుల దగ్గర ఆప్షన్ తీసుకొని మాత్రమే కోతలు విధించాలని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు. అంతేకా కుండా ఇప్పుడునెల జీతం లో ముందస్తుగానే కోత విధించారనీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని విధించిన కోతను మళ్ళీ రేపు జీతంలో కలిపి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధమవుతున్నామని వారు తెలిపారు..

# ఆర్టీసీ విలీనం చేయాలని ఎర్రబ్యాడ్జీలతో నిరసన



**హైదరాబాద్, బలగం టీవీ**

తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సంస్థను పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేశారు. ఆదివారం మధిర, మణుగూరు డిపోల వద్ద కార్మికులు, సిబ్బంది ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.వేతనాలు పెంచకపోతే గడ్డి తిని బతకాలా?' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వీవోఏలు ఆగ్రహం వ్యక్తంచేశారు. 'రూ.5 వేల కనీస వేతనంతో, కడుపేదరికంతో నెట్టుకొస్తున్న తమ ఆకలి బాధలు ప్రభుత్వానికి కన్పించడం లేదా?' అంటూ ప్రశ్నించారు. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట, కరకగూడెం మండలాల్లో ఆకులు, పచ్చిగడ్డి తింటూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

# ఉద్యోగులకు హెల్త్ స్కీమ్..

ఇద్దరు ప్రతినిధులు ఈ ట్రస్ట్ సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఒకరిని ట్రస్ట్‌కు సీఈవోగా నియమిస్తారు. ఇక ఈహెచ్ఎస్‌పై సీఎం సమీక్ష నేపథ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో ఉద్యోగ సంఘాల నేతలతో సీఎస్ రామకృష్ణారావు సమావేశం కానున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 2న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగులకు కొత్త ఈహెచ్ఎస్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నట్టు సమాచారం. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమం వేదికపై 50 మంది ఉద్యోగులకు ఈహెచ్ఎస్ కార్డులు అందజేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆ రోజున సాధ్యం కాకపోతే ఈ నెల 10లోపు కార్డుల పంపిణీ మొదలవుతుందని వెల్లడించాయి. కొత్త ఈహెచ్ఎస్ అమలుకు అవసరమైన వివరాల సేకరణ ఇప్పటికే మొదలైంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలన్నీ క్రోడీకరించడంపై ఆర్థిక శాఖ దృష్టిపెట్టింది. మే 31లోపు వివరాలన్నీ అప్‌లోడ్ చేయాలని గతంలోనే అన్నిశాఖలకు సర్క్యులర్ జారీ చేసింది. ఆ కసరత్తు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. ఈ వివరాల ఆధారంగానే ఈహెచ్ఎస్ డిజిటల్ హెల్త్ కార్డులు, క్యాష్‌లెస్ చికిత్స సేవలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో 7.5 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు దీనితో లబ్ధిపొందనున్నట్టు అంచనా.


# ఉచిత కరెంటుకు కాంగ్రెస్ సర్కార్ ఉరి

పూర్తిగా రద్దు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని మండిపడ్డారు. తెలంగాణ రైతన్నలపై జరుగుతున్న ఈకుట్రను ప్రతిపౌరుడూ వ్యతిరేకించి వారికి అండగా నిలువాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. రేవంత్‌రెడ్డి చెప్పింది చేయడని, ఇచ్చిన హామీ నెరవేర్చడనే విషయం తెలంగాణ ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు. అందుకే రైతు డిసమ్ పేరిట రేవంత్‌రెడ్డి చెప్తున్న మాటలన్నీ ముమ్మాటికీ అబద్ధాలేనని, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక హామీనీ అమలు చేయకుండా, తెలంగాణలోని అన్ని వర్గాలను మోసం చేసిన విషయాన్ని ప్రజలు, రైతులు గుర్తుంచుకోవాలని కోరారు. అన్నదాతల కండ్లల్లో ఆనందం చూడాలని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటును తీసుకొస్తే.. దాన్ని ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రైతు డిస్కమ్‌ను తెస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు . రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతన్నలకు కేవలం 3 గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించాడని, అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని ఆచరణలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో ఎకడా లేని విధంగా కేసీఆర్ ప్రారంభించిన ఉచిత విద్యుత్తు పథకాన్ని రైతన్నలకు అందకుండా చేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. లోపల ఇంతటి దారుణమైన రైతు వ్యతిరేక కుట్రను దాచుకొని, పైకి మాత్రం ఉచిత కరెంట్ కోసమే ప్రత్యేక రైతు డిసమ్ తెస్తున్నామని రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పడం విడ్డూరంగా ఉన్నదని పేర్కొన్నారు. 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఉన్న కరెంట్ కోతను పూర్తిగా తీర్చేలా చేసింది కేసీఆర్ కాదా? రాష్ట్రం ఏర్పడకముందు హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఎకడపడితే అకడ కరెంట్ కోతలు ఎంత తీవ్రంగా ఉండేవో గుర్తు చేసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు. కరెంట్ కోసం రైతన్నలతో పాటు చివరికి పారిశ్రామికవేత్తలు కూడా పరిశ్రమలకు హాలిడేలు ప్రకటించిన పరిస్థితిని మర్చిపోవద్దని చెప్పారు. అంతటి దుస్థితి నుంచి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల్లోనే 65 ఏండ్లలో కాంగ్రెస్ చేయని పనిని చేసి చూపెట్టారని, 24 గంటల కరెంట్ అందించిన నాయకుడు ముమ్మాటికీ కేసీఆరేనని తేల్చిచెప్పారు. 79 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల విద్యుత్తు ఇచ్చిన నాయకుడు కేసీఆరేనని కొనియాడారు. కేసీఆర్ గుర్తులు చెరిపేస్తానన్న రేవంత్ రెడ్డి, చివరికి రైతన్నలకు ఇచ్చే 24 గంటల కరెంట్‌ను కూడా ఆపే కుట్ర చేస్తున్నాడని నిప్పులు చెరిగారు.

# డిస్కమ్‌ల ప్రైవేటీకరణకు సీఎం రేవంత్ కుట్ర

ఎరిట రూ.25 లక్షలు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. కుమ్మెర గ్రామంలో కుల వివక్షతో ఓ పసిగుడ్డును చంపేశారని, అదే గ్రామానికి వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.పాలమూరు ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను దసరాలోగా ప్రారంభించకపోతే ఆ మరుసటి రోజు నుంచే పాదయాత్ర చేస్తానని చెప్పారు.

# భర్త కళ్ళముందే భార్య గొంతుకోసి హతమార్చిన దుండగులు




సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం ప్రాంతంలో శనివారం రాత్రి ఒక మహిళ దారుణ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. భర్త కళ్ల ముందే దుండగులు ఆమెను లాక్కెళ్లి గొంతు కోసి పారిపోయారు. ఈ ఘటనలో భర్త కూడా తీవ్రంగా గాయపడ్డాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్, మీనాదేవి దంపతులు ఐడీఏ బొల్లారం వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్నారు. శనివారం రాత్రి స్థానికంగా జరిగిన సంతకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా గండిగూడెం క్రీడా ప్రాంగణం సమీపంలో వారి ద్విచక్రవాహనం ఆగిపోయింది. ఈ సమయంలో చెట్ల పొదల మధ్య నుంచి బయటకు వచ్చిన దుండగులు భర్తపై దాడి చేసి, భార్యను బలవంతంగా లాక్కెళ్లారు. అనంతరం మీనాదేవి గొంతు కోసి హత్య చేసి పరారయ్యారు. భార్యను కాపాడటానికి ప్రయత్నించిన అనిల్ కుమార్‌పై కూడా కత్తులతో దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన అనిల్ కుమార్‌ను సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు అనిల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐడీఏ బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు గురైన మహిళ శవాన్ని పోస్ట్‌మార్టం కోసం పంపించారు. దుండగులు ఎవరు, హత్యకు కారణం ఏమిటి అనే విషయాలపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. సీసీటీవీ కెమెరాలు, స్థానికుల నుంచి సమాచారం సేకరించి నిందితులను అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. ముఖ్యంగా మహిళలు రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లడం సురక్షితం కాదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ముందుగా విలీన ప్రక్రియనే చేపట్టాలి

## ఎస్ డబ్ల్యూ యు

- ఐఎన్ టిఎస్ డిమాండ్
- జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా ఎర్ర బ్యాడ్జీలతో నిరసనలకు పిలుపు
- అశ్వద్ధామ రెడ్డి జేఏసీతో మాకు సంబంధం లేదు: జక్కుల మల్లేష్, సయ్యద్ మహమూద్ , గుడిశాల అబ్రహం

**హైదరాబాద్, బలగం టీవీ**

ఆర్టీసీలో ముందుగా విలీన ప్రక్రియనే చేపట్టాలని ఎస్ డబ్ల్యూ యు-ఐఎన్టీయూసీ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేష్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమూద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిశాల అబ్రహం శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత మే ఒకటో తేదీన ముఖ్యమంత్రి తో జరిగిన సమావేశంలో విలీన ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరినట్లు వారు గుర్తు చేశారు. అలాగే ఆర్టీసీ ఎండి ని నేరుగా కలిసి విలీన ప్రక్రియపై చర్చించామని తెలిపారు. జూన్ రెండో తేదీని 'అప్పాయింటెడ్ డేట్'గా ప్రకటించాలని కోరుతూ.. రెండు రోజుల క్రితం మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు ని కలిసి మెమొరండం సమర్పించినట్లు వెల్లడించారు. కొన్ని యూనియన్లు తమ స్వలాభం కోసం అవలంబిస్తున్న 'రెండు నాలుకల ధోరణి' వల్లే విలీన ప్రక్రియలో సమస్యలు తలెత్తుతున్నాయని వారు విమర్శించారు. కార్మికుల ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలకే కొన్ని యూనియన్లు ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. ఇదే క్రమంలో అశ్వద్ధామ రెడ్డి నేతృత్వంలోని జేఏసీతో తమకు ఎలాంటి సంబంధం లేదని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం జూన్ ఒకటో తేదీన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి 'డిమాండ్ డే' నిర్వహించాలని ఎస్ డబ్ల్యూ యు- ఐ ఎన్ టి యు సి పిలుపునిచ్చింది. విలీన ప్రక్రియ వేగవంతం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

# వర్సిటీ వేసవి సెలవుల పొడిగింపు



**హైదరాబాద్, బలగం టీవీ** ఎండ తీవ్రతల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలు వేసవి సెలవులు పొడిగించాయి. రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలుండటం, హాస్టళ్లల్లో నీటి కొరత వంటి సమస్యల దృష్ట్యా సెలవులు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. గతంలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం మే 1 నుంచి 31 వరకు సెలవులు ప్రకటించాయి. సోమవారం నుంచి పునఃప్రారంభం కావాల్సి ఉన్నది.ఉస్మానియా, పాలమూరు యూనివర్సిటీలు జూన్ 6 వరకు సెలవులు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేశాయి. జూన్ 7 ఆదివారం కాగా, జూన్ 8 సోమవారం ఈ వర్సిటీల్లో క్లాసులు ప్రారంభం కానున్నాయి. కాకతీయ, శాతవాహన వర్సిటీలు జూన్ 5 వరకు సెలవులు పొడిగించగా, ఇవి జూన్ 6న తిరిగి ప్రారంభమవుతాయి. డిగ్రీ, పీజీ కాలేజీలకు ఇవి వర్తిస్తాయి. విద్యావారోత్సవాలు, జనగణన విధుల్లో కొందరు డిగ్రీ అధ్యాపకులుండటం, ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో సెలవులు పొడిగించారు.